# తెలంగాణవీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

ఆదివారం /17.03.2024


# "మీట్ ది ప్రెస్"


## కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




తెలంగాణవీణ,హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులయింది. ఆరు గ్యారంటీల్లోని పదమూడు పథకాల్లో ఐదు పథకాలను అమల్లోకి తెచ్చింది. ధరణి సమస్యల పరిష్కారం కోసం కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ దశల్లో ఉన్న 29,384 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేసి నియామక పత్రాలను ఇచ్చింది. పాతబస్తీ మెట్రోకు శంకుస్థాపన చేసిన సర్కార్ రెండు కీలక ఎలివేటెడ్ కారిడార్ల పనులకు శ్రీకారం చుట్టింది. కాళేశ్వరం, విద్యుత్ ప్రాజెక్టులపై విచారణకు విశ్రాంత జడ్జిల కమిటీలను ఏర్పాటు చేసింది.దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సు వేదికగా సుమారు రూ.40,232 కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం ఆకర్షించింది. రైతు సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కార్యక్రమం చేపట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిసి పలు వినతి పత్రాలను అందించారు. ఫలితంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్, మెహిదీపట్నంలో రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు చేసింది. తాజాగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది మీడియా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తమ ప్రభుత్వం వంద రోజుల్లో పూర్తి చేసిన గ్యారంటీలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన వివరిస్తున్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ దూకుడు..



* మరోసారి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ నోటీసులు..
* ఈ నెల 21న విచారణకు రావాలని కేజ్రీవాల్ కు ఆదేశం..
* బెయిల్ ఇచ్చిన గంటల వ్యవధి లోనే 9వ సారి ఈడీ నోటీసులు..

# వంద రోజుల్లో.. అబద్ధాల హస్తం

## కేటీఆర్ ట్వీట్




తెలంగాణవీణ,హైదరాబాద్

మాజీమంత్రి కేటీఆర్ కాంగ్రెస్ వందరోజుల పాలనపై కీలక ట్వీట్ చేశారు. వంద రోజుల్లో.. వంద తప్పులు..పదేళ్ల తరువాత.. రైతులకు తిప్పలు..నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేసిన " అబద్ధాల హస్తం " @INCTelangana అంటూ ట్వీట్టర్ వేదికగా తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ వంద ప్రశ్నలు సంధించారు.

# బీఆర్ఎస్ కు బిగ్ షాక్

## – కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్





తెలంగాణవీణ,హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనే కాకుండా... చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఏఐసీసీ ఇంఛార్జి దీపా దాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. దానం నాగేందర్ రాజకీయ ప్రస్థానం కూడా కాంగ్రెస్ పార్టీతో ముడిపడి ఉంది. గతంలో ఆ పార్టీ పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన... మంత్రిగా కూడా పని చేశారు. 2009లో ఎమ్మెల్యేగా గెలిచి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్ లో మంత్రి అయ్యారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి పోటీ చేసిన ఆయన... ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ఫైర్ అయిన ఈటల

తెలంగాణవీణ,హైదరాబాద్




ఈటల రాజేందర్ సమావేశంలో మాట్లాడుతూ.. ఈమధ్య కాలంలో నడమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ నెలరోజుల్లోనే రెండు నాల్కలధోరణితో మాట్లాడుతున్నారు. మోదీగారు మా పెద్దన్న, ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని కేటాయించారు అని చెప్పిన సీఎం.. మళ్లీ మోదీ ఎంది అనిమాట్లడుతున్నారు. కెసిఆర్ కూడా అలానే మాట్లాడారు. ఆయనకు పట్టిన గతే మీకు పడుతుంది. నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకో. అధికారం ఉందని ఎది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరు. కెసిఆర్ ఫోన్ టాపింగ్ చేస్తున్నారు అని విమర్శించిన వీరు కూడా ఫోన్ టాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అప్రజాస్వామికం వ్యవహరిస్తే ఖబర్ధార్. పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు వ్యవహరిస్తున్నారు..రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తుల ఎంత వేదిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుంది. ఒక్క రాష్ట్రంలో ఉండి నేనే అన్నీ అనుకుంటున్నావు. నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారు అని మర్చిపోకు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చిన ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టిన గెలిచేది బీజేపీనే అని ప్రజల ఆశీర్వాదం తమకే ఉంటుంది అని అన్నారు.

# మల్కాజ్‌గిరిలో ఎవరొచ్చినా గెలుపు బీఆర్ఎస్‌దే : లక్ష్మారెడ్డి

తెలంగాణవీణ,హైదరాబాద్





మల్కాజ్‌గిరిలో గెలుపే లక్ష్యంగా మాజీ మంత్రి మల్లారెడ్డి నివాసంలో జరిగిన ఎమ్మెల్యేల సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి హాజరైన పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సదర్భంగా అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. అనంతరం మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ధన్యవాదాలు చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. హైదరాబాద్‌లో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయ్యాక ప్రజలకు కేసీఆర్ విలువ ఏంటో తెలిసి వచ్చిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కచ్చితంగా నన్ను ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరూ నాకు అండగా ఉంటారని తెలిపారు. తాను ఎన్నో సేవ కార్యక్రమాలు చేశాను.. వేలాది మందికి ఆపరేషన్‌లు, ఉచితంగా విద్య అందించానని గుర్తుచేశారు. బీజేపీనే కాదు.. ఎవరొచ్చినా మల్కాజ్‌గిరిలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా దానం నాగేందర్..!

## అయోమయంలో బొంతు రామ్మోహన్ ....?



## మొదలైన SIB మాజీ DSP ప్రణీత్ రావు మొదటి రోజు కస్టడీ విచారణ...

రహస్య స్థలంలో ప్రణీత్ రావ్ ని విచారిస్తున్న అధికారులు...
సీసీసీ లో ప్రణీత్ రావు ని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం
చంచల్ గూడ జైల్ నుండి ప్రణీత్ ను వైద్యపరీక్షలు చేయించి కస్టడీ లోకి తీసికొచ్చిన పంజాగుట్ట ఎస్.ఐ...

